మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

అంబరాన్నంటిన దసరా సంబురాలు..

దసరా ఉత్సవాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి,అక్టోబర్ 13, ప్రభాతవార్త: విజయదశమిని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంతో పాటు గ్రామాల్లో దసరా ఉత్సవాలు అంబరాన్నంటాయి. శనివారం దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రక్కన గల ప్రభుత్వ స్థలంలో విజయదశమి వేడుకలను నిర్వహించారు. జమి షమీయతే పాపం..షమీ శత్రువినాశనం... అర్జునషయ్య.. ధనుర్ధారి, రామశయ్య ప్రియదర్శిని అని షమీ పూజను కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, శ్రీశ్రీశ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్‌బాబుల ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు పూజలు చేశారు. విజయదశమి వేడుకల్లో భాగంగా స్వర్ణ భారతి కళా నిలయం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో ఈ ప్రాంగణం జనసంద్రాన్ని తలపించింది. దసరా ఉత్సవాలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రావణసుర దహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాలకు విరాళాలు అందజేసిన దాతలతో పాటు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డినిపూలమాలలు, శాలువాలుతో ఘనంగా సన్మానించారు.జమ్మి ఆకును ఒకరికొకరు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ సభ్యులు, కల్వకుర్తి పట్టణ నాయకులు తదితరులు ఉన్నారు.

పాఠశాలల అభివృద్ధికి యాపర్ల ఎన్ఆర్ఐ పది లక్షల విరాళం

పెబ్బేరు అక్టోబర్ 13 ప్రభాతవార్త : పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలోని ప్రాథమిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల అభివృద్ధి కార్యక్రమాలకు పది లక్షల విరాళం అందజేస్తున్నట్టు యాపర్ల గ్రామ వాస్తవ్యుడు, ఎన్ ఆర్ఐ సూదిరెడ్డి శ్రీహరి రెడ్డి ప్రకటించారు. పెబ్బేరు మండలంలోని యాపర్లకు దసరా పండగ కోసం వచ్చిన ఆయనను హైస్కూల్ హెడ్మాస్టర్ పలుస శంకర్ గౌడ్, యాపర్ల పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీహరి రెడ్డి మాట్లాడుతూ దాదాపు నలభై ఐదు సంవత్సరాల కిందట తమ గ్రామంలో నిర్మించి పాఠశాల శిథిలావస్థకు చేరడం చాలా బాధ కలిగించిందని అన్నారు. ఈ పాఠశాలలో చదువు కున్న ఒక పూర్వ విద్యార్థిగా దీనితో పాటు ప్రాథమిక పాఠశాల భవనాన్ని కూడా పటిష్ట నిర్మాణం చేపట్టడానికి , విద్యార్థుల ఉపాధ్యాయుల బోధనా అవసరాల సామాగ్రి కోనుగోలు కోసం నా వంతుగా సహకారం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే హై స్కూల్‌లో దాదాపు మూడు లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు శ్రీహరి రెడ్డి చెప్పారు. రెండు పాఠశాలలకు సంబంధించి అభివృద్ధి పనులు, సామాగ్రి కొనుగోలు దశల వారిగా కొనసాగించాలని హెడ్మాస్టర్ లను కోరారు. విద్యార్థుల గూర్చి ఆయన మాట్లాడు తూ చెడు వ్యసనాలకు లోను కాకుండా గొప్పగా చదువుకోవాలని హితువు పలికారు. ఈ విద్యా సంవత్సరం పదవ,ఏడవ తరగతిలో మొదటి మార్కులు సాధించే వారికోసం ముందుగానే గోల్డ్ కైన్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో లైబ్రరీ గదిని గ్రామ పెద్ద సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఇదే గ్రామానికి చెందిన దాతలు సూగూరు సత్యనారాయణ పదవ తరగతి పిల్లలు చదువుకోవడానికి స్టడి చైర్లు అందించగా, ముంత శ్రీనివాస్ యాదవ్ విద్యార్థులందరికి రెండు జతల ఏక రూప దుస్తులను ప్రకటించారు. గ్రామస్తులైన విజయ కుమార్ పదివేలు, డా. యాదగిరి ఐదు వేల రూపాయలు ప్రకటించారు. దాతలను హెడ్మాస్టర్ పలుస శంకర్ గౌడ్, ఉపాధ్యాయులు మైనోద్దీన్ ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్ తదితరులు ఘనంగా సత్కరించారు. ఈనాటి కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎస్.నరేందర్ రెడ్డి, విక్రమ్ గౌడ్, గోకారి, ఆర్ డి ఎస్ నిర్వాహకులు చిన్నమ్మ థామస్, గాయకుడు ఎం.ఎ సత్తార్, స్వరాజ్యం బాబు రెడ్డి, బైరోజు చంద్రశేఖర్ మున్నగువారు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు చెక్కు అందజేసిన సుతిని శ్రీహరి రెడ్డి

పాఠశాల ఎన్ఆర్ఐ దాత వచ్చాక నాడు ఫోటో నేడు ఫోటో

నీటికుంటలో పడి అన్నదమ్ములు మృతి

తండాలో విషాద ఛాయలు

మూసాపేట, అక్టోబరు 13 ప్రభాతవార్త : మండలంలోని స్ఫూర్తి తండాలో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి. పొలానికి వెళ్లి ప్రమాదవశాత్తు ఎన్ఆర్ఈజిఎస్ పథకంలో తవ్వినటువంటి ఇంకుడు గుంతలో పడి నానావత్ సక్రునాయక్ జ్యోతి దంపతులకు కుమారులు సాయినాయక్ (12) సాకేత్ నాయక్ (9) ఇద్దరు కొడుకులు ఒక కుమార్తె ఉన్నారు. తండా సమీపంలో ఉన్న తమ వ్యవ సాయ పొలానికి వెళ్లి వచ్చేవారు. అలాగే వస్తారని తల్లిదండ్రులు అనుకున్నారు. చీకటి పడుతున్న ఇంటికి రాకపోవడంతో పొలం దగ్గరికి వెళ్లి వెతికారు. పిల్లలు ఎక్కడ కనిపించకపోవడంతో పక్క పొలంవారు మీ పిల్లలు ఇక్కడికి రాలేదని చెప్పడంతో పొలానికి వెళ్లే రోడ్డు పక్కన ప్రమాదవశా త్తు ఉన్న నీటిగుంట వైపు పరిశీలించగా పిల్లల చెప్పులు కనిపించగా నీటిలో దూకి వెతికి పిల్లలను నీటి గుంతలో నుండి బయటికి తీశారు. పెద్దబ్బాయి సాయి అక్కడే మరణించాడు. రెండో అబ్బాయి సాకేత్ ప్రాణాలతో ఉన్నాడని గమనించి జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో వాంతులు చేసుకుని చనిపోయాడని తెలిపారు. చేతికొచ్చిన ఇద్దరు మగపిల్లలు చనిపోవడంతో తల్లిదండ్రు దిగ్భ్రాంతి వ్యక్తంచేస్తూ దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. గ్రామస్తులు జరిగిన విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వగా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీనివాసులు ఇవ్వగా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీనివాసులు ఘటన స్థలానికి చేరుకుని నీటి కుంటను పరిశీలించి కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

నీటి కుంటలో పడి మృతి చెందిన చిన్నారులు

ఈ నెల 18న గద్వాలకు మంత్రులు రాక....

గద్వాల, అక్టోబర్ 13 ప్రభాతవార్త: ఈ నెల 18న రాష్ట్ర మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవానికి వస్తున్నారు. చైర్మన్ నీలి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఉదయం 11-00 గంటలకు ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ నందు జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేయుచున్నాను. కార్యక్రమానికి ఆర్ అండ్ బి శాఖ మాత్యులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్, తెలంగాణ వైద్యశాఖ మంత్రి దామోదరాజనరసింహ, ఎంపీ డాక్టర్ మల్లు రవి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరవ్రతున్నారు. కావున ఎంఈఓలు. జిహెచ్ఎం లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ ఉద్యోగ సంఘల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాలు, మేధావులు, విద్యాభిమానులు, అందరూ హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని నీలి శ్రీనివాసులు కోరారు.

జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియామకమైన నీలి శ్రీనివాసులు

సీఎంకు దసరా శుభాకాంక్షలు...

కల్వకుర్తిటౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి లో ఎలు అభివృద్ధి పనులు, శంకుస్థాపన కార్యక్రమాల కు విచ్చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ కలి సి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మా నించారు. సీఎంను కలిసిన వారిలో మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూప తిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ వంగూరు మండల అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, కాంగ్రెస్ నాయకులు గోళి సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ

తమ బిడ్డ రాకతో మురిసిన కొండారెడ్డిపల్లి...

- కొండారెడ్డిపల్లిలో ఘనంగా దసరా సంబురాలు
- స్వగ్రామంలో దసరా పండుగను జరుపుకున్న సీఎం రేవంత్‌రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు...
- గజమాల, బోనాలు, పూలవర్షంతో సీఎంకు ఘన స్వాగతం

వంగూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త:సాధారణ వ్యక్తిగా గ్రామం నుంచి వెళ్లి జెడ్పీటీసీగా రాజకీయ రంగ ప్రవేశం చేసి అంచెలంచెలుగా ఎదుగుతూ తన రాజకీయ ప్రస్థావాన్ని కొనసాగిస్తూ ఏ స్థాయిలో ఉన్న దసరా పర్వదినాన్ని మాత్రం తన స్వగ్రామంలో చేసుకోవడం అనవాయితీగా కొనసాగుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా సీఎం హోదాలో దసరా ఉత్సవాల్లో పాల్గొనేందుకు స్వగ్రామానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కొండారెడ్డిపల్లి ప్రజలు గజమాల, బోనాలు, బతుకమ్మలు, పూలవర్షంతో ఘన స్వాగతం పలుకుతూ మురిసిపోయారు. శనివారం ప్రత్యేక హెలికాప్టర్‌లో తన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి ఓపెన్‌టాప్ జీప్‌లో గ్రామంలోని ప్రజలను పలుకరిస్తూ రంగు రంగుల బతుకమ్మలతో, గజమాలతో పూల వర్షం కురిపిస్తూ గ్రామస్తులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. మొదటిసారిగా ముఖ్యమంత్రి హోదాలో స్వగ్రామానికి రావడంతో గ్రామస్తులు ఆనందోత్సవాలతో ఉప్పొంగిపోయారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు రూ.45లక్షలతో నిర్మించిన ప్రాథమిక వైద్యశాల, రూ.55లక్షలతో నిర్మించిన యాదయ్య స్మారక గ్రంథాలయ భవనం, రూ.72లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేయడంతో పాటు కొండారెడ్డిపల్లి గ్రామంలో భూగర్భ మురుగునీరు పైపులైన్ నిర్మాణం, మురుగునీరు శుద్ది కేంద్రం, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.18కోట్లతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. రూ.64కోట్లతో అత్యాధునిక ప్రయాణ ప్రాంగణ నిర్మాణం, ప్రధాన రహదారి మీదుగా విద్యుద్దీపాలంకరణ పనులు, రూ.32లక్షలతో నిర్మించే చిన్న పిల్లల పార్కు, బహిరంగ వ్యాయమాశాల నిర్మాణాలకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు నిర్వహించి గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు మామిడి మొక్కను నాటారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించి గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి చేరుకోవడంతో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో అమ్మవారికి ఘన స్వాగతం పలికారు. ఆంజనేయస్వామిని సీఎం దర్శించుకొని ప్రత్యేక పూజలు గావించారు. సాయంత్రం దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ శివారులోని జమ్మిచెట్టు వద్దకు చేరుకొని జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా స్వగ్రామానికి సీఎం రేవంత్‌రెడ్డి రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించి బందోబస్తును ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంట నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, జిల్లా శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి, ఠాకూర్ బాలాజీసింగ్ తదితరులు ఉన్నారు.

పజలకు అభివాదం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

మామిడి మొక్కను నాటుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

జమ్మి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

పజలకు అభివాదం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

మన్యంకొండలో ఘనంగా విజయదశమి వేడుకలు

- దక్షిణకట్ట వద్ద శమిపూజ
- శేషవాహనంపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు
- దక్షిణకట్ట వరకు ఘనంగా సేవ
- అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి దర్శనం

దేవరకద్ర అక్టోబరు 13 ప్రభాతవార్త: మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి విజయదశమి (దసరా) పర్వదిన వేడుకలు అంగరంగా వైభవంగా జరిగాయి. ప్రతి ఏడాది దేవస్థానంలో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ దేవస్థానంలో విజయదశమి పర్వదిన వేడుకలను సాంప్రదాయరీలో నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం ముందున్న దక్షణ కట్ట వద్ద పురోహితులు శమిపూజను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాల వద్ద ఈ పవిత్ర కార్యక్రమాన్ని దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాస రాజుల అధ్వర్యంలో భక్తిశ్రద్దలతో నిర్వహించారు.అందరూ నూతన వస్త్రాలు ధరించి సన్నాయి వాయిధ్యాల మధ్య దేవస్థానం నుండి దక్షిణకట్ట వరకు ఊరేగింపుగా వెళ్ళి శమిపూజను నిర్వహించారు. అనంతరం బంగారం(జమ్మీ ఆకులను)ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు రాజేశ్,నరసింహ్మయ్య,పర్యవేక్షకుడు నిత్యానందచారి,దేవస్థానం సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మన్యంకొండలో శేషవాహనసేవ నిర్వహిస్తున్న పూజారులు

శేషవాహనంపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు

మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి శేషవాహనం సేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు శేషవాహనంపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అయితే విశేషదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి శేషవాహనసేవను -మిగతా2లో..

పైపు పగిలి భగీరథ నీళ్లు వృధా...

పైపు పగిలి నీరు వృధాగా పోతున్న దృశ్యం

గద్వాల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: మిషన్ భగీరథ పైపు పగిలి గత రెండు రోజులుగా త్రాగునీరు వృధా అవుతుందని బీరేల్లి మాజీ సర్పంచ్ నీలేష్ రెడ్డి తెలిపారు. గద్వాల మండలము బీరెల్లి గ్రామ సమీపంలో ఉర చెరువు దగ్గర భగీరథ పైపు పగితి భారీగా త్రాగునీరు వృధా అవుతుందని వారు గుర్తించారు. ఇది ఇలాగే వదిలేస్తే గ్రామంలో తాగునీటి సమస్యలు నెలకొనే అవకాశం వుందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పైపు లీకేజిని అరికట్టి త్రాగునీరు వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ముగిసిన దసరా ఉత్సవాలు..

- ఘనంగా దుర్గమ్మ,బతుకమ్మల ఊరేగింపు..
- భాజా భజంత్రీలు,బొడ్డెమ్మల మధ్య జలప్రవేశం..
- ఊరేగింపులో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఇతర నాయకులు,మహిళలు..

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్,కమిషనర్ సురేందర్‌రెడ్డి

నవరాత్రులలో భాగంగా భూత్పూర్ అంజనేయస్వామి ఆలయం వద్ద నిర్వహించిన నాటక ప్రదర్శన

భూత్పూర్,అక్టోబర్ 13,ప్రభాతవార్త : తొమ్మిది రోజుల పాటు భక్తులను అలరించిన దుర్గమ్మ,బతుకమ్మలు శనివారం బొడ్డెమ్మలు, భాజాభజంత్రీలు,కోలాటాల ఆటల నడుమ జలప్రవేశం చేశారు. తొమ్మిది రోజులు విభిన్న రూపాలలో అమ్మవారు దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు.తొలి రోజు బాలా త్రిపురసుందరిదేవి,రెండో రోజు గాయత్రీదేవి,మూడో రోజు అన్నపూర్ణాదేవి,నాల్గొరోజు కాత్యాయిని దేవి, ఐదో రోజు లలితాదేవి,ఆరో రోజు శ్రీలక్ష్మిదేవి,ఏడో రోజు మహాసరస్వతీదేవి,ఎనిమిదో రోజు మహిషాసురమర్ధిని, తొమ్మిదో రోజు రాజరాజేశ్వరిదేవిగాను రోజుకో రూపంలో దర్శనమిచ్చారు.ఇక ఐదో శక్తిపీఠం అలంపూర్ జోగుళాంబదేవి,ఆరో శక్తిపీఠం శ్రీశైలంలో బ్రమరాంబదేవి దేవీని నవరాత్రుల్లో విభిన్న రూపాలలో కొలుస్తారు.తొలిరోజు శైలపుత్రి,రెండో రోజు బ్రహ్మచారిణి,మూడో రోజు చంద్ర ఘంట,నాల్గొ రోజు కూష్మాండ,ఐదో రోజు స్కందమాత,ఆరో రోజు కాత్యాయినిదేవి,ఏడో రోజు కాళరాత్రి,ఎనిమిదో రోజు మహాదేవి, తొమ్మిదో రోజు సిద్ధిధాత్రిదేవిగా కొలువగా,అమ్మవారు రోజుకో రూపంలో దర్శనమిస్తున్నారు.ఇలా తొమ్మిది రోజులు ప్రత్యేకపూజలందు కున్న దుర్గామాతను పదో రోజు విజయదశమి రోజున భారీ ఊరేగింపుతో భాజా భజంత్రీలు,కోలాటాల నడుమ సమీపంలోని తటాక ం,చెర్వులో జలప్రవేశం గావించారు. శరన్నవరాత్రులతో పాటు తలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మను తొమ్మిది రోజుల పాటు తీరొక్క పువ్వులతో అందంగా అలంకరించి బతుకమ్మ ఆడారు.ప్రభుత్వ పరంగా వివిధ శాఖలలో అధికారులు,మహిళా ఉద్యోగినులు బతుకమ్మ ను అందంగా వివిధ పూలతో తయారు చేస్తారు.బతుకమ్మలో ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర పుష్పం తంగేడుతో పాటుగునుగు,బంతి, చామంతి,బీర,చంద్రకాంత, చల్లగుత్తి,చిట్టిచామంతి,గడ్డిపూలు,గన్నేరు,గులాబీ,గుమ్మడిపూవు,మల్లెపూవు,కనకాంబరాలు,కాశీరత్నం,కట్ల పూలు,లిల్లి,మందారం, గడ్డిపూలు,పట్టుకుచ్చులపూలు,నందివర్ధనం,నేలగులాబీ,వాముపూవు,తామరపూవు వంటి పూలతో అందంగా అలంకరించి,బతుకమ్మను పేర్చి తొమ్మిదిరోజుల పాటు తీరొక్క పూలతో రూపుదిద్ది బతుకమ్మ పాటలతో ఆడి పాడి పూలపండుగను ఘనంగా నిర్వహించారు. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ,రెండో రోజు అటుకుట బతుకమ్మ,మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాల్గొరోజు నానెబియ్యం బతుకమ్మ,ఐదో రోజు అట్ల బతుకమ్మ,ఆరో రోజు అలిగిన బతుకమ్మ,ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ,తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా తీర్చిదిద్ది ధూందాంతో చెర్వులు,కుంటలు,తటాకాలలో నిమజ్జనం చేశారు.భూత్పూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మున్సిపాలిటీ ఆధ్వర్యంలోలో ఏర్పాటు - మిగతా2లో..

టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

బాలానగర్,అక్టోబరు 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని స్టేషన్ రోడ్డులో గల భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా శుక్రవారం మోదంపల్లి గ్రామానికి చెందిన స్వామి (26) టిప్పర్ ఢీకొని మృతి చెందాడు. శుక్రవారం రాత్రి 9.30గం.ల సమయంలో బైక్ ఆగి కూరగాయలు తీసుకుంటుండగా వెనక నుంచి వచ్చిన టిప్పర్ ఢీకొట్టి పై నుంచి వెళ్లడంతో స్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఒక వ్యక్తి మృతికి కారణమైన డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని మృతుడి బంధువులు, గ్రామస్తులు శనివారం ఉదయం జాతీయ రహదారిపై ధర్నా చేశారు. అనంతరం బాలానగర్ ఎస్సై తిరుపాజి మృతుడి బంధువులకు, గ్రామస్తులకు నచ్చజెప్పి, మృతుడి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ధర్నా విరమింపజేశారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపాజీ తెలిపారు.

స్వామి (ఫైల్)

ధర్నా విరమింపజేయడానికి మృతుడి బంధువులతో చర్చిస్తున్న ఎస్సై తిరుపాజీ

ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్‌గా శశిధర్..

ఆత్మకూర్ అక్టోబర్ 13 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ గా కోస్గి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నటువంటి చెక్కి శశిధర్ ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టనున్నట్లుగా తెలిసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం అయినా కొండగల్ లోని కోస్గి మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్నటువంటి చెక్కి శశిధర్ ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ గా బదిలీ కావడంతో ఇక్కడ పనిచేస్తున్నటువంటి మున్సిపల్ కమిషనర్ నాగరాజు కోస్గి మున్సిపాలిటీకి కమిషనర్ గా బదిలీ అయినట్లుగా సమాచారం ఈ మేరకు సోమవారన రోజు ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ గా చెక్కిని శశిధర్ బాధ్యతలు చేపట్టిన ట్లుగా తెలిసింది.

కమిషనర్ శశిధర్

ముఖ్యమంత్రికి పండుగ శుభాకాంక్షలు ఎమ్మెల్యే

దేవరకద్ర,అక్టోబరు 13 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మదుసూధన్‌రెడ్డి(జియంఆర్) దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తన సొంత గ్రామంలో దసరా వేడుకలలో పాల్గొనడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లి గ్రామానికి వచ్చారు.దీంతో నాగర్‌కర్నూల్ యంపీ మల్లురవి,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ,దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌లతో కలసి ఆ గ్రామానికి ఎమ్మెల్యే మదుసూధన్‌రెడ్డి వెళ్ళి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యమంత్రికి శాలువాకప్పి సన్మానించారు.అలాగే దేవరకద్ర నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను చేయండంతో ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రితో కలసి నిర్వహించిన జమ్మిపూజలు కూడ ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి,దేవరకద్ర,కొకుంట్ల మండలాల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు అంజిల్‌రెడ్డి,రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ సాయిబాబ మృతి పేదలకు నష్టం...

టీపీఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ ప్రభాకర్....

గద్వాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త: ప్రొఫెసర్ సాయిబాబా మృతి పేద ప్రజలకు తీవ్ర నష్టం అని టీపిఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ ప్రభాకర్ అన్నారు. రాజ్య నిర్బందాన్ని ఎదిరించి నిలబడి, పీడిత ప్రజల విముక్తి కొరకు పోరాటాలే మార్గమని సాయిబాబా అనేక పోరాటాలు చేశారు అన్నారు. నమ్మిన సెద్దాంతానికి చివరి ఉపిరి వరకు కట్టుబడిన ప్రో. సాయిబాబా మరణం హృదా కాదు అన్నారు. ఆయన జీవించిన కాలం చేసిన పోరాటం, ఎదురుకున్న నిర్బంధం ప్రపంచ చరిత్రలో నిలుస్తుందన్నారు. ఆయన పోరాట చరిత్రను ప్రజలు పాఠాలుగా చదువుకుంటారన్నారు. కామ్రేడ్ సాయిబాబాకు జోహార్లు తెలిపారు.

ప్రభాకర్ (ఫైల్)

ఎంబిబిఎస్ సీట్ సాధించిన దివ్యకు ప్రోత్సాహం

సింగరేణి సిఎండి బలరాంనాయక్

బాలానగర్,అక్టోబరు 13 ప్రభాతవార్త : బాలానగర్ మండలం తిరుమలగిరి గామానికి చెందిన సింగపోగు అంజయ్య కూతురు సింగపోగు దివ్య వరంగల్ ప్రభుత్వ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా సింగరేణి సిఎండి బలరాంనాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్ లోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో దివ్య, వారి కుటుంబ సభ్యులు కలిసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి, మెడిసిన్ మొదటి సంవత్సరం ఫీజుల నిమిత్తం రూ. 25 వేలు ప్రోత్సాహకంగా అందజేశారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివి ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వైద్య విద్యలో రాణించి కన్న తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తెచ్చి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

విద్యార్థినీని సన్మానిస్తున్న దృశ్యం

నవరాత్రుల ఉత్సవాలలో ప్రత్యేక పూజలు

అలరించిన మహిళలు ,యువకులు

కొత్తకోట,అక్టోబర్ 13 ప్రభాతవార్త : నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో యువకులు ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి అత్యంత వైభవంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. నైవేద్యంతో కూడిన ప్రసాదాలను పంచుతూ బొడ్డెమ్మలు, నృత్యాలతో అలరించారు.చివరి రోజు విగ్రహాన్ని ఊరేగింపు చేస్తూ భక్తి పాటలు పాడుతూ దగ్గరలోని డ్యాం నీటిలో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ప్రతి ఏటా సమిష్టిగా ఉంటూ వేడుకలను ఘనంగా చేపడుతున్న యువతను అందరూ అభినందించారు. కార్యక్రమంలో పెద్దలు, మహిళలు, యువకులు,చిన్నారులు పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న యువకులు

భక్తి శ్రద్ధలతో జమ్మి చెట్టుకు పూజలు...

కల్వకుర్తి, అక్టోబర్ 13 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో దసరా పండుగ సందర్భంగా జమ్మి చెట్టుకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దసరా అంటేనే షమీ పూజ, వేద పండితుల వేద మంత్రాలు పటిస్తూ దసరా ప్రాముఖ్యతను వివరించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా విజయదశమి జరుపుకుంటామని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు అన్నారు. పూజా అనంతరం అందరికి జూలూరి రమేష్‌బాబు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా సందర్భంగా వాసవీమాతను వెండివీరతో అలంకరించారు. వాసవీ దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై షమీ పూజలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, సభ్యులు నారాయణరాజు, దాచేపల్లి నితిన్‌కుమార్, పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్,దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, చిగుళ్లపల్లి శ్రీధర్, శివ్వ జగదీశ్వర్, మరియు ఆర్యవైశ్య మహాసభ పట్టణ, మండల సంఘం, అవోపా, వాసవీక్లబ్ మరియు అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

షమీ పూజలో దేవాలయ ట్రస్టీ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు, సభ్యులు, భక్తులు

వెండీ చీర అలంకరణలో అమ్మవారు

వైభవంగా ముగిసిన దేవిశరన్నవరాత్రి వేడుకలు

- సాంప్రదాయరీతిలో పూజలు

- ఘనంగా కుంకుమార్చనలు,హోమాలు

దేవరకద్ర,అక్టోబరు 13 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలో దేవిశరన్నవరాత్రి వేడుకలు శనివారం రాత్రి ఘనంగా ముగిసాయి. దాదాపు 9 రోజుల పాటు అమ్మవారికి సాంప్రదాయ రీతిలో వివిధ పూజలు నిర్వహించారు.ఆయా గ్రామాలలో ప్రత్యేకంగా ముస్తాబు చేసిన మండపాలలో కనకదుర్గ అమ్మవారిని ప్రతిష్టించి గత కొన్ని రోజులుగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవరకద్ర,లక్ష్మీపల్లి కనకదుర్గామాత,కొకుంట్లలలోని ఆలయాలలో అమ్మవారు ప్రతిరోజు వివిధ అలంకరణలలో భక్తకోటికి దర్శనమిచ్చారు.

దేవరకద్రలో వాసవిమాత అలయంలో..

దేవరకద్రలో వాసవిమాత అలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకలలో భాగంగా దుర్గామాత అమ్మవారు శనివారం రాత్రి వాసవిమాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం కార్యక్రమంతో పాటు పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ దేవాలయంలో కూడ ప్రతి రోజు అమ్మవారు వివిద అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అలాగే కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.దేవస్థానం పూజారి హరిశంకర్‌శర్మ అధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి,గుద్దేటి మంజుల రాణి,చంద్రయ్యశెట్టిలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.దేవిశరన్నవరాత్రి పర్వదిన వేడుకల సందర్భంగా దేవరకద్రలోని పోచమ్మగుడి వద్ద ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారు అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజు దుర్గామాత అమ్మవారు ఈ వివిధ అలంకరణలో దర్శనమిచ్చారు. దీనికి గాను స్థానిక పోచమ్మగుడి వద్ద మండపాన్ని ఏర్పాటు చేసి సర్వాంగసుందరంగా అలంకరించారు.

కొకుంట్లలో...

మండలం కొకుంట్ల,గోపన్‌పల్లిలలో దేవిశరన్నవరాత్రి వేడుకల సందర్భంగా దుర్గామాత అమ్మవారు శనివారం రాత్రి అలంకరణలో దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.పూజారులు మఠం సురేశ్‌స్వామి,రాచాల చంద్రశేఖర్‌స్వామిల అధ్వర్యంలో అమ్మవారికి పలు పూజలు నిర్వహించారు.అలాగే కుంకుమార్చన పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

కొకుంట్లలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

కుంకుమార్చన చేస్తున్న మహిళలు

దేవరకద్రలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

ముగిసిన దసరా ఉత్సవాలు..

(మొదటి పేజీ తరువాయి)

చేసిన బతుకమ్మ వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) పాల్గొని సంబురాల్లో పాలు పంచుకున్నారు.మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బతుకమ్మ సంబురాల్లోను,దేవీ నవరాత్రులలో భాగంగా శ్రీఅంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబురాల్లో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డిలతో పాటు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లిక్కి విజయ్‌గౌడ్ వివిధ పార్టీల నాయకులు పాల్గొని బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప,బజార్ పరుశు రాం,గోవర్ధన్‌గౌడ్,లిక్కి రాజేశ్‌గౌడ్‌లు,బీఆర్ఎస్ పార్టీ నుంచి సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,మేకల సత్యనారాయణ,గడ్డం ప్రేమ్,గడ్డం యాదయ్య,గడ్డం రాములు,వడ్ల బ్రహ్మయ్య,గొడుగు వెంకటరాజు,పులగుర్ల మల్లేష్, సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ రాకేష్ గౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్,మండి ఆటో వెంకటయ్య,బజార్ శ్రీశైలంలతో పాటు అంజనేయ భజన కమిటీ సభ్యులు సత్తూర్ కృష్ణయ్య గౌడ్,శ్యాంసుందర్‌చారి,చీపుర్ల సాయిలు,గొడుగు మూర్తి,తిర్లపురం విజయ్,మేదరి నారాయణ,అంజనేయులు స్వామి,లట్టపల్లి లక్ష్మణ్ రావు(చిన్నరాజు),హస్నాపూర్ కొండన్న,పిచ్చకుంట్ల నర్సింహులు తదితరులు నవరాత్రులు,అఖండ భజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు .ఇక దేవి శరన్నవరాత్రులలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో శ్రీకృష్ణరాయభారం నాటక ప్రదర్శన నిరహించారు. దుర్యోధన పాత్రలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ సీనియర్ నాయకుడు బోరింగ్ నర్సింహులు అద్భుతంగా నటించి పలువురిని మొప్పించారు.

బతుకమ్మ ఆడుతున్న భూత్పూర్ పట్టణ మహిళలు,బాలికలు

ఊరేగింపులో బొడ్డెమ్మ ఆడుతున్న మహిళలు

మన్యంకొండలో ఘనంగా విజయదశమి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

భక్షిణకట్ట వరకు నిర్వహించారు. అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పురోహితుల వేదమంత్రాలు,భక్తుల హరినామ శ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు.

మన్యంకొండలో దసరా వేడుకల సందర్భంగా స్వామి వారు శేషవాహనంపై శ్రీదేవి భూదేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరిరామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మన్యంకొండలో శమిపూజ నిర్వహిస్తున్న చైర్మెన్ మధుసూధన్‌కుమార్

ప్రమాదాల నివారణకు దేవరకద్ర పోలీసుల అవగాహన

- ప్రజలను జాగృతం చేస్తున్న ఎస్ఐ నాగన్న ప్రసంగాలు

దేవరకద్ర,అక్టోబరు 13 ప్రభాతవార్త: దేవరకద్రలో అటోలలో కిక్కిరిసి వెళ్తున్న కూలీలకు ప్రమాదాల నివారణకు గత కొన్ని రోజులుగా దేవరకద్ర పోలీసుల అవగాహన కల్పిస్తున్నారు.ప్రమాదాల నివారణతో పాటు వారి జీవితాలు మెరుగుపడటానికి ఎస్ఐ నాగన్న అధ్వర్యంలో స్థానిక పోలీసులు కృషి చేస్తున్నారు.ఈ విషయంలో తమవంతు సహకారం అందిస్తున్నారు.ఆయా ప్రాంతాల వద్ద అటోలలో కూలీ పనికి వెళ్తున్న కూలీలకు ప్రమాదాలకు గురికాకుండ ఉండటంతో పాటు వారి పిల్లలు బాగా చదువుకొనేలా కూడ పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు.ఈ సదర్భంగా అటోలలో కూలీ పనికి వెళ్తున్న కూలీలతో ఎస్ఐ నాగన్న మాట్లాడుతూ....బాలకార్మికులను పనిలో పెట్టుకొంటే వారిపై తగు చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వడానికి వారికి చదువు నేర్పడానికి తల్లితండ్రులు కృషి చేయాలన్నారు.ఆటోలలో స్థోమతకు మించి కూలీలను తీసుకెళ్ళరాదన్నారు.ఒకవేళ అలా వెళ్తే వారిపై చర్యలు తీసుకొంటామన్నారు.ఎట్టిపరిస్థితులలో చిన్న పిల్లలను తల్లితండ్రులు పనిలో పెట్టరాదన్నారు.అలాగే వ్యాపారులు కూడ వారిని పనిలో పెట్టుకోరాదన్నారు.పిల్లల బంగారు భవిష్యత్తుకు పాటుపడాలన్నారు.పిల్లలు సంపాదించి తెచ్చిపెట్టిన డబ్బులకు ఆశపడి వారి జీవితాలను నాశనం చేయరాదన్నారు.ఈ విషయంలో తల్లితండ్రులు ఆలోచించాలని ఎస్ఐ నాగన్న సూచించారు.ఈ విషయంలో మీడియా సహకారం కూడ ఎంతైన ఉందన్నారు.గత కొన్నిరోజులుగా ఈ తరహాలో దేవరకద్ర ఎస్ఐ నాగన్న ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసే పలు కార్యక్రమాలలో తమ సిబ్బందితో కలసి పలు విషయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అందరి మన్నలను పొందుతున్నారు.సమాజంలో ప్రజలను పట్టిపీడిస్తున్న పలు రుగ్మతలను రూపు మాపడానికి తమ ప్రసంగాల ద్వారా ఆయన కృషి చేస్తున్నారు.ఆయన ప్రసంగాలు అందర్ని ఆకట్టుకొంటున్నాయి.జాగృత పరిచేలా ఉన్నాయి.

మాట్లాడుతున్న ఎస్ఐ నాగన్న

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

కొత్తకోట అక్టోబర్ 13 ప్రభాతవార్త: కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి, మంజుల ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించడం పట్ల శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల కరుణాకర్ రెడ్డిని అభినందిస్తున్న శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన గ్రామానికి మంచి పేరు తీసుకోచ్చారని ఉద్యోగ వృత్తిలో అతి పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తే అని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తు మీ చేతిలో ఉంటుందని వారిని చక్కటి ప్రయోజకులుగా చేసే ప్రయత్నంలో మీరు ముందుండాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేసిందని గుర్తు చేశారు. అందులో 4వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యను అందిస్తుందని అందులో సుమారు 150 మందికి పైగా ఉపాధ్యాయులు అవసరం పడుతుందని తెలిపారు. ఈ పాటశాలలపై మీరు ప్రచారం చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించలేని కష్టకాలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కొలువుల పండగ జరిగిందని ఎంతో మంది నిరుద్యోగులను ఈరోజు ఉద్యోగ అవకాశాలు లభించాయని సంతోషం వ్యక్తం చేశారు. ఇంకా మీరు మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచుగోకరయ్య, మాజీ ఎంపీటీసీ సంజీవుడు, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు కరాటే శివ యాదవ్, బాలయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సీనియర్ నాయకులు

ఘనంగా దుర్గామాత నిమజ్జనం...

ఆత్మకూరు అక్టోబర్ 13 ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో గడచిన పది రోజులుగా పూజలు అందుకున్న దుర్గామాత అమ్మవారు విగ్రహాన్ని ఆదివారం రోజు పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించిన అనంతరం ప్రియదర్శిని జూరాల ప్రధాన మేడమ కాలువలో ఘనంగా నిమజ్జనం నిర్వహించారు. పట్టణంలోని కేశవ నగర్ కాలనీకి చెందిన పలువురు మహిళలు భక్తులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పురవీధుల గుండా అమ్మవారి విగ్రహాన్ని ఊరేగిస్తూ సాంప్రదాయ పద్ధతిలో నృత్యాలు నిర్వహిస్తూ ప్రజలను విశేషంగా ఆకర్షించారు. తొమ్మిది రోజులపాటు విశేష పూజలు అందుకున్న అమ్మవారిని ఘనంగా ఊరేగింపు నిర్వహించిన అనంతరం జూరాల ప్రధాన ఎడమ కాలువలో నిమజ్జనం నిర్వహించారు. దుర్గామాత అమ్మవారి నిమజ్జనం వేడుకలను పురస్కరించుకొని ఆత్మకూర్ సిఐఎస్ఐ ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి నిమజ్జనం కొనసాగించేలా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త బంగారు భాస్కర్ తో పాటుగా మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ పలువురు ప్రముఖులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో సాంప్రదాయ నృత్యాలతో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

కొకుంట్లలో వైభవంగా దుర్గామాత ఊరేగింపు

దేవరకద్ర,అక్టోబరు 13 ప్రభాతవార్త: కొకుంట్ల మండల కేంద్రంలో దేవిశరన్నవరాత్రి వేడుకల సందర్భంగా దుర్గామాత ఊరేగింపుని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది గ్రామంలో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తారు,అందులో భాగంగానే ఈ ఏడాది కూడ అమ్మవారి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు.దర్గామాత అమ్మవారి ఊరేగింపుకు అడగడుగునా గ్రామస్థులు స్వాగతం పలికి తరించారు.ఈ సందర్భంగా అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు.ఈ సందర్భంగా పూజారులు మఠం సురేశ్‌స్వామి,రాచాల చంద్రశేఖర్‌స్వామిల అధ్వర్యంలో అమ్మవారికి పలు పూజలు నిర్వహించారు.అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

నాగారంలో ఎమ్మెల్యే పూజలు

దేవరకద్ర,అక్టోబరు 13 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం నాగారంలో శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మదుసూధన్‌రెడ్డి దుర్గామాతకు పూజలు నిర్వహించారు. దేవిశర న్నవరాత్రి వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే ఈ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్యే పలు పూజలు నిర్వహించారు.గ్రామానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు.ఎమ్మెల్యే పై గ్రామస్థులు పూలవర్షం కురిపించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు అంజిల్‌రెడ్డిలతో పాటు గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

శమీపూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్..

భూత్పూర్,అక్టోబర్ 13,ప్రభాతవార్త : దసరా వేడుకలో భాగంగా శనివారం నిర్వహించిన ప్రత్యేక శమీపూజలో భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ పాల్గొని జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భూత్పూర్ పట్టణంలో దసరా వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు.పట్టణంలో దక్షిణ దిక్కున ఉన్న మునిరంగస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన శమీ వృక్షానికి మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు టి మురళీధర్‌గౌడ్,లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్,సత్తూర్ అశోక్‌గౌడ్, గడ్డం రాములు,గడ్డం యాదయ్య,గొడుగు వెంకటరాజు,వడ్ల బ్రహ్మయ్య,బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప,బజార్ పరుశురాం,దొబ్బలి శ్రీశైలం,పులగుర్ల మల్లేష్,సత్తూర్ కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

బాలానగర్,అక్టోబరు13 ప్రభాతవార్త:మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన సింగపోగు రాములమ్మ (65) అనారోగ్యంతో శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు నేనావత్ జగన్ నాయక్ రాములమ్మ మృతికి సంతాపం తెలిపి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.

ఘనంగా విజయదశమి వేడుకలు

- జమ్మిచెట్లకు పూజలు

- ఆడపడుచులతో కళకళలాడిన ఇళ్ళు

దేవరకద్ర అక్టోబరు 13 ప్రభాతవార్త: దేవరకద్ర,కొకుంట్ల మండలాలలో విజయదశమి(దసరా)పర్వదిన వేడుకలు శనివారం అంగరంగా వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆయా మండలాలలో ప్రజలు నూతన వస్త్రాలు ధరించి సన్నాయి వాయిధ్యాల మద్య ఊరేగింపుగా వెళ్ళి జమ్మిచెట్లకు సాంప్రదాయ రీతిలో పూజలు నిర్వహించారు. అనంతరం బంగారం(జమ్మీ ఆకులను)ఒకరికొకరు ఇచ్చ

భక్తిశ్రద్ధలతో విజయదశమి వేడుకలు

బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 13 ప్రభాత వార్త: నాగర్‌కర్నూల్‌జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల్లో విజయదశమి పర్వదిన వేడుకలను ఆయాగ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో దసరా ఉత్సవ వేడుకలకు ప్రతి ఒక్క రు నూతన దుస్తులు దరించి షమీ వృక్షానికి ఎ మ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజ లు గావించారు. మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలు ఆడి చెరువులో నిమజ్జనం చేశారు. బతుక మ్మ వేడుకల్లో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ఆమె సతీమణితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామస్తులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో విజయదశమి వేడుకలు

షమీ పూజలో పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు

జమ్మి పూజ వద్ద పూజలు చేస్తున్న మాజీ సర్పంచ్, గ్రామస్తులు

వెల్దండ, అక్టోబర్13 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో విజయదశమి పర్వదిన వేడుకలను ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో దసరా ఉత్సవ వేడుకలకు ప్రతి ఒక్కరు నూతన దుస్తులు దరించి షమీ వృక్షానికి మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలు ఆడి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామస్తులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. షమీ పూజా అనంతరం ఒకరి కొకరు ఆలింగనం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు గావించారు. కార్యక్రమంలో గ్రామస్తులు యెన్నం కృష్ణారెడ్డి, మట్టవెంకటయ్యగౌడ్, చిందంకృష్ణయ్య, విజయేందర్‌రెడ్డి, శశిపాల్‌రెడ్డి, క్యాసారపు వెంకటయ్య, భయ్యమల్లయ్య, ఉప్పుఆంజనేయులు, పూరిరమేష్, రాజేందర్‌రెడ్డి, నిరంజన్, శ్రీను ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, మల్లేష్, వెంకటేష్, పుల్లయ్య, లింగంముదిరాజ్, ప్రసాద్‌పాటు తదితరులు ఉన్నారు.

పండుగలు సంతోషాన్నిస్తాయి:డీఎస్పీ

నారాయణపేట టౌన్, అక్టోబరు 13 ప్రభాతవార్త : పండగలనేవి అందరికీ సంతోషాన్ని, ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయని డీఎస్పీ ఎన్.లింగయ్య తెలిపారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బారంబావి దగ్గర ఏర్పాటు చేసిన రావణాసుర దహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ లింగయ్య మాట్లాడుతూ ప్రజలంతా మత సామరస్యాన్ని చాటుతూ తమ పండగలు శాంతియుతంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని తెలిపారు. అలాగే గణపతి ఉత్సవాలు, దసరా దేవి నవరాత్రి ఉత్సవాలకు పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చట్ట ప్రకారం ప్రజలందరూ నడుచుకోవాలని, చట్టానికి ఎవరైనా వ్యతిరేకంగా ఉంటే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టాలనేవి మనం ఏర్పాటు చేసుకున్న చట్టాలని దానికి అందరూ లోబడి ఉండాలని తెలిపారు. ప్రజలంతా శాంతియుతంగా సామరస్యంగా తమ పండగలు జరుపుకోవాలని అందుకు సహకరించిన ఉత్సవ కమిటి సభ్యులకు ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు, బిజెపి నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.

లక్కి డ్రా స్కీమ్‌పై కేసు నమోదు

చిన్నంబావి, అక్టోబర్ 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని పలు గ్రామాలలో తిరుమల ఎంటర్‌ప్రైజెస్ లక్కి డ్రా స్కీమ్ పేరుతో సంస్థ ఏర్పాటు చేసి 16 నెలలు సుమారు 2 వేల మంది పైబడి సభ్యులతో ప్రతినెల రూ. 1000లపైబడి సభ్యులతో ప్రతినెలా రూ. 1000ల చొప్పున వసూలు చేసి 16 నెలల అనంతరం సభ్యులు కట్టిన రూ. 16 వేల విలువ గల ప్రైజులు ఇస్తామంటూ నమ్మపలికి మోసం చేసిన సంఘటనలో మండల పరిధిలోని పలు గ్రామాలలో ఏజెంట్లుగా వ్యవహరించిన వారి ఫిర్యాదు మేరకు చిన్నంబావి మండల ఎస్సై పబ్బతి రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మూడు రోజుల క్రితం ఏజెంట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 420,406, ఆర్/డబ్ల్యు 120, 7/ లాటరీస్ యాక్ట్ ప్రకారం నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. తిరుమల ఎంటర్‌ప్రైజెస్ స్కీమ్‌లో ఐదుగురు నిర్వాహకులకు గాను పలువురు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు. త్వరలోనే లాటరీ స్కీంలో మోసం చేసిన నిర్వాహకులను విచారించి బాధితులకు అండగా ఉంటామని మండలంలో ఎక్కడైనా లక్కి డ్రా పేరుతో స్కీముల ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ హెచ్చరించారు.

బహుమతులు అందజేసిన అక్కి శ్రీనివాస్ గౌడ్

పెబ్బేర్ అక్టోబర్ 13 ప్రభాతవార్త: పెబ్బేర్ పట్టణంలో విజయదశమి దసరా సందర్భంగా శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఆర్పిఎల్ 9 ఎడిషన్ క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఫైనల్‌లో శివ కింగ్స్, మధు వారియర్స్ జట్లు తలపడ్డాయి ఇందులో శివ కింగ్స్ జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టుకు రూ. 4 వేల నగదు, కప్ ను వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. రన్నర్ జట్టుకు రూ. 3 వేల నగదును శివకుమార్ టిఎంఆర్ యువసేన అందించారు. అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యువకులు క్రిడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ వేణు, వెంకటయ్య గౌడ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

బికెఆర్ ఫౌండేషన్ ఛైర్మన్‌గా జి.బాలకృష్ణరెడ్డి

మక్తల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త : విద్యార్థులు కష్టపడి కాకుండా చదువుపై ఇష్టంతో చదువుకుని భవిష్యత్తులో ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని బికెఆర్‌ఫౌండేషన్ ఛైర్మన్ జి.బాలకృష్ణారెడ్డి అన్నారు. ఈఏడాది జరిగిన పబ్లిక్‌పరీక్షల్లో 10వతరగతిలో 10/10జిపిఎ సాధించిన మక్తల్, మాగనూరు, కృష్ణ, ఉట్కూర్, నర్వ మండలాలకు చెందిన విద్యార్థులకు ఆదివారం 100 గ్రాముల వెండి చొప్పున బహుమతిగా అందించడంతో పాటు జ్ఞాపికలు అందించి పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నేరడుగాం పీఠాధిపతి సిద్ధలింగేశ్వరస్వామి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తనయుడు చిత్రం అచ్యుతరామ్, మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజయదశమి వేడుకలు

నారాయణపేట టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త : పట్టణంతో పాటు వివిధ మండలాల్లో విజయదశమి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జమ్మిచెట్టును గ్రామ పురవీధుల గుండా హిందూ సంప్రదాయ బద్ధంగా ర్యాలీగా వెళ్లి గ్రామపెద్ద సమక్షంలో జమ్మిపూజ నిర్వహించారు. జమ్మిఆకును బంగారంగా స్వీకరించి చెడు తొలగి మంచి ఆలోచనలతో ముందుకు సాగాలని జమ్మి ఆకు బంగారంగా స్వీకరించి గొప్ప సంస్కృతి గురించి చెప్పుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు తదితరులు ఉన్నారు.

వైభవంగా వెంకటగిరి స్వామి కళ్యాణం

పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు

కొత్తకోట అక్టోబర్ 13 ప్రభాతవార్త : కొత్తకోట పట్టణ సమీపంలో వెంకటగిరి క్షేత్రం నందు వెలిసిన శ్రీ భూలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభోగంగా నిర్వహించారు. పూజలు అనంతరం అమ్మవారికి మంత్రోచ్చరణల మధ్య మేళ తాళాలతో స్వామివారి కళ్యాణం శనివారం విజయదశమి పండుగ రోజున అంగరంగ వైభవంగా శోభయమానంగా అలంకరించి కళ్యాణ మండపంలో ప్రత్యే పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవంలో జిలకర బెల్లం తదితర పూజలు అనంతరం అమ్మవారికి మంగళసూత్రధారణ జరపించారు. స్వామి వారి జన్మ నక్షత్రం శ్రావణ నక్షత్రం రోజున వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తి విగ్రహాలను ఆలయం అర్చకులు పట్టువస్త్రాలతో అలంకరణ చేసి కళ్యాణ మండపంలో అర్చకుల వేద మంత్రాలతో కళ్యాణం వైభవంగా నిర్వహించారు. సింగరా ఆచార్యులు, కిట్టు స్వామి, అమిత్ స్వాములు స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించారు. ఆలయ గర్భగుడి నుండి ఉత్సవ మూర్తి విగ్రహాలని కళ్యాణ మండపం వద్దకు తీసుకువచ్చి కళ్యాణం నిర్వహించిన తర్వాత పల్లకిలో కూర్చోబెట్టి పూజలు చేసి వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి భక్తులు పల్లకి సేవతో గోవింద నామస్మరణల మధ్య భూజాలపై పల్లకిని మోస్తూ ఆలయం చుట్టూ భక్తులు పెద్ద సంఖ్యలో ప్రదక్షణలు చేస్తూ పల్లకి సేవలు వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సావాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో గొల్ల బాబు, వేముల శ్రీనివాస్ రెడ్డి, నరోత్తం రెడ్డి, బలిజేపల్లి శ్రీనివాసులు శెట్టి, కురుమూర్తి సాగర్, గంగు బాల్ రెడ్డి, పాలెం రాంబాబు రెడ్డి, సతీష్ కుమార్, సంబరి భాస్కర్, వెంకట్ రెడ్డి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వ వాహనంపై అమ్మవారి ఊరేగింపు

- అమ్మవారి లడ్డు వేలం రూ.71,116 - ముగిసిన శరన్నవరాత్రోత్సవాలు...

శోభయాత్రలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, వాసవీక్లబ్ మరియు అనుబంధ సంస్థల సభ్యులు

కల్వకుర్తి, అక్టోబర్ 13, ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని శ్రీ కన్యాకపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఆదివారంఅమ్మవారిని పుష్పాలంకరణలో చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఉదయం సుప్రభాత సేవ నిర్వహించి నిత్య పూజలు నిర్వహించారు. 9 రోజుల పాటు అమ్మవారికి నిత్య పూజలు నిర్వహించి శరన్నవరాత్రోత్సవాల కార్యక్రమాలను అంగరంగా వైభవోపేతంగా గావించారు. దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారిని అశ్వ వాహనంపై పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం వద్ద అశ్వవాహనంలో పుష్పాలంకరణలో ఉన్న వాసవీమాత విగ్రహాన్ని ఉంచి ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి జూలూరి రమేష్‌బాబు దంపతులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు మహిళలు అమ్మవారికి మంగళ హారతితో ఘన స్వాగతం పలికారు. మహిళలు, యువతులు దాండియా, కోలాటాలతో ఊరేగింపు కన్నుల పండువగా కొనసాగింది. సింహద్రి డికార్డిగేటర్స్‌లో అవబృద స్నానం, పూజలు, శ్రీ వాసవీమాత అమ్మవారి ఉద్వాపన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అమ్మవారి ముందు కుంభం పోయుట, భక్తులచే ఖడ్గములు వేయించుట కార్యక్రమాన్ని ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా నిర్వహించారు. 9 రోజుల పాటు విశేషంగా నిత్య పూజలందుకున్న అమ్మవారి లడ్డును దాచేపల్లి నరసింహస్వామి రూ.71,116లకు వేలం పాటలో దక్కించుకున్నారు. 9 రోజుల పాటు అమ్మవారికి ధరించిన చీరలను వేలం పాట నిర్వహించడంతో పలువురు అమ్మవారి చీరలను వేలంలో దక్కించుకున్నారు. అత్యధికంగా దుర్గామాత చీరను రూ.1,70,116లకు వాస రవికుమార్ దక్కించుకున్నారు. 9 రోజుల పాటు వివిధ రూపాల్లో అమ్మవారికి అలంకరించిన చీరలు మొత్తం రూ.16,65,336లు సమకూరాయి. వేలం లడ్డు, అమ్మవారి చీరలను దక్కించుకున్న వారిని ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. శోభయాత్రలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. వాసవీమాత అమ్మవారిని నిమజ్జనం చేశారు. దసరా పర్వదినాన వాసవీమాత ఆలయంలో ఆలయ ఫౌండర్ జూలూరి రమేష్‌బాబు అధ్యక్షతన జమ్మి పూజ నిర్వహించి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, సభ్యులు నారాయణరాజు, దాచేపల్లి నితిన్‌కుమార్, పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, దాచేపల్లి శ్రీనివాసులు, కొండూరు గోవర్ధన్, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, చిగుళ్లపల్లి శ్రీధర్, శివ్వ జగదీశ్వర్, మరియు ఆర్యవైశ్య మహాసభ పట్టణ, మండల సంఘం, అవోపా, వాసవీక్లబ్ మరియు అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

దళిత ప్రశాంతిపై దాడిచేసిన దుండగులను అరెస్టు చేయాలి

ఆసుపత్రిలో బాధితురాలిని పరామర్శించిన కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు, సామాజిక ఉద్యమకారుడు

బాధితురాలిని పరామర్శిస్తున్న డా. ప్రేమ్‌కుమార్

ఇటిక్యాల, అక్టోబర్13 ప్రభాతవార్త: అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండలం చిన్నపోతులపాడు గ్రామంలో ఈనెల 10వ తేదీన బతుకుదెరువు కోసం గ్రామంలో బజ్జీల బండి నడుపుకుంటున్న దళిత ప్రశాంతి అలియాస్ ఎస్తేర్ మ్మ మీద అదే గ్రామానికి చెందిన చాకలి యుగంధర్ చాకలి సతీష్ వాళ్ల తల్లి అరుణ కలిసి మాదిగ కులం పేరుతో దూషించి బజ్జీల బండి తీసివేయాలని దౌర్జన్యంగా బజ్జీల కొరకు వాడే సలసల కాగుతున్న వేడి నూనెను ప్రశాంతిపై చల్లడం జరిగిందని, ప్రశాంతి ఒళ్లంతా వేడి నూనెతో కాలిపోవడం జరిగిందని కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలని ఆదివారం కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు హిమాద్రి రవికుమార్, సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్‌కుమార్‌లు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితురాలితో పాటు అక్కడున్న వారితో మాట్లాడి జరిగిన ఘటనపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి దౌర్జన్య సంఘటన జరిగినప్పటికి మానవపాడు స్థానిక ఎస్సై ఆ గ్రామంలోకి వచ్చి నిందితుల ఇంట్లోకి వెళ్లి కూర్చున్నాడే గాని ఒంటిపై నూనెతో కాలిపోయినటువంటి బాధితురాలిని కనీసం పలకరించడం కూడా చేయలేదని దాడి చేసిన దుండగులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదని బాధితులు తమ ముందు వాపోయారని అంతేకాక మరుసటిరోజు గ్రామస్తులతో కలిసి పోలీస్ స్టేషన్‌కి వెళితే ఉదయం 10 గం.ల నుండి రాత్రి పది గంటల దాకా వేచి చూసిన తర్వాత వచ్చిన ఎస్సై ఈదాడిపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగిందని బాధితురాలు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్న నేటి వరకు దుండగులపై ఎలాంటి చర్యలు లేవని ఆరోపించారు. దళిత ప్రశాంతికి న్యాయం జరిగేదాకా పోరాడుదామని దాడి చేసిన దుండగులు యుగంధర్, సతీష్‌లను వెంటనే అరెస్టు చేయాలని ఈ సంఘటన పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి మానవపాడు ఎస్సైపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకుడు హిమాద్రి రవికుమార్, సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్‌కుమార్ డిమాండ్ చేశారు.

ఎస్ఎఫ్ఐ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం

అభ్యర్థులను సన్మానిస్తున్న దృశ్యం

నారాయణపేట టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగులు సాధించిన అభ్యర్థులకు ఎస్ఎఫ్ఐ, టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో కోటకొండ గ్రామంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు వి. భాస్కర్, వరంగల్ చంద్రశేఖర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. బాల్‌రామ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. విజయం వెనకాల ఎంతో కఠోర శ్రమ ఉండడం వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. చదువు మనిషిని జ్ఞానవంతున్ని చేస్తుందని అన్నారు. పుత్రోత్సాహం పుత్రుడు పుట్టినప్పుడే కాదని పుత్రుడు ఒక ప్రయోజకుడుగా అవతరించినప్పుడే తల్లిదండ్రులకు నిజమైన పుత్రోత్సాహం కలుగుతుందని అన్నారు. తల్లిదండ్రులకు, గ్రామానికి తన పుట్టిన నేలకు తన విజయంతో పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం గొప్ప విషయమని అన్నారు. కొంతమంది యువకులను మనం సమాజంలో చూస్తున్నామని, ఎన్నో చెడు వ్యసనాలకు బానిసగా మారి తల్లిదండ్రులకు భారంగా, సమాజానికి చీడపురుగులా తయారవుతున్న దుస్థితి మనం చూస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయ, పోలీస్ కానిస్టేబుల్, ఆర్మీ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తదితర ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగులు సాధించిన వారిని సమాజంలో ఆదర్శంగా తీసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఇష్టంతో చదవాలన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు యంగల్ మార్కండేయులు మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు గుండెగారి నరేష్ మాట్లాడుతూ జీవితంలో మనిషి విజయం సాధించాలంటే లక్ష్యానికి అనుగుణంగా సరైన ప్రణాళికతో కృషి చేయాలని అన్నారు. అనంతరం వివిధ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు అనిత, శీలం మోహన్, రాఘవులు, చంద్రశేఖర్‌రెడ్డి, ఎం. భాస్కర్, శ్రీకాంత్, బి. శ్రీధర్, అజయ్, అభిలాష్‌గౌడ్, ఎం. ఆంజనేయులులకు ఎస్ఎఫ్ఐ టిఎస్ యుటిఎఫ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో అంగడెల్లి బాలకృష్ణ, సీత సుదర్శన్, బాయి గుంతల కాశప్ప, ఎస్ఎఫ్ఐ నాయకులు భాను తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శరన్నవరాత్రోత్సవాలు...

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వెల్దండ, అక్టోబర్ 13 ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి 9 రోజుల పాటు అమ్మవారిని వివిధ అలంకరణలో అలంకరించి నిత్య పూజలు నిర్వహించారు. వెల్దండ మండల కేంద్రంలోని బుధవారిపేట ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతిష్టించిన అమ్మవారి వద్ద మహాయజ్ఞం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణతో పాటు పలువురు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రీక జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లుతాయన్నారు. అమ్మవారిని భక్తితో పూజించి కొలిస్తే ఆ ఇంట్లో సుఖ శాంతులతో పాటు అష్టయిశ్వర్యాలు సమకూరుతాయని వారు పేర్కొన్నారు. సుఖమయమైన జీవితాన్ని మానవులు అలవర్చుకోవాలని, అలాంటి జీవితం ఒక్క ఆధ్యాత్మిక శక్తి ద్వారానే లభిస్తోందన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శరన్నవరాత్రోత్సవాలను అంగరంగా వైభవంగా, కన్నుల పండువగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించి నిత్య అన్నదాన కార్యక్రమాలను నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను వారు అభినందించారు. 9 రోజుల పాటు నిత్య పూజలందుకున్న అమ్మవారికి వివిధ రూపాల్లో అలంకరించిన చీరలను ప్రవళిక ప్రశాంత్ దంపతులు రూ.14,200, అచల రాజేష్ దంపతులు రూ.8500లు, వసంతి మధుసూదన్‌రావు దంపతులు రూ.6500లకు దక్కించుకున్న పాండురంగనాయక దేవాలయంలో ప్రతిష్టించిన అమ్మవారి నిమజ్జన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి శోభయాత్ర నిర్వహించి శోభయాత్రలో మహిళలు కోలాటాలు వేస్తూ కోలాహలంగా సందడి చేస్తూ నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

పీడిత ప్రజల పక్షపాతి ప్రొ॥ జిఎన్ సాయిబాబాకు జోహార్లు

మక్తల్ టౌన్, అక్టోబరు 13 ప్రభాతవార్త : ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని, ఏఐపిఆర్ఎఫ్ కన్వీనర్‌గా ఉంటూనే, తెలంగాణ ఉద్యమం న్యాయబద్ధమైనదని, ఉద్యమాన్ని బలపరిచిన వ్యక్తి ప్రొ॥ జి.ఎన్ సాయిబాబా, ఢిల్లీ యూనవర్సిటీలో ప్రొఫెసర్‌గా ఉంటూనే, మెరుగైన సమాసం కోసం, ప్రజాస్వామ్యమతన భవిష్యత్తు కోసం, సమ సమాజాన్ని కలలు గన్నాడు. ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఆదివాసుల మీద, దళితుల మీద, పేదల మీద జరుగుతున్న దోపిడీని అణిచివేతని వ్యతిరేకించాడు. అడవిలోని ఖనిజ గనుల దోపిడి కోసం జరుగుతున్న ఆపరేషన్ గ్రీన్ హంగ్‌ను వ్యతిరేకించాడు. కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర, కెఎన్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, ఐఎఫ్‌టియు నాయకులు, ఎజి భుట్టో, డిటిఎఫ్ అధ్యక్షులు పరంధాములు, కెఎన్‌పిఎస్ నాయకులు డి. చంద్రశేఖర్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు పోలప్ప, అడ్వకేట్ దత్తాత్రేయ, కెఎన్‌పిఎస్ నాయకులు లింగన్న, కొలిమి రాములు, విజయ్‌కుమార్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు మద్దిలేటి, టివివి జిల్లా మాజీ, డిటిఎఫ్ నాయకులు హైమావతి, మౌనిక, సిఐటియు నాయకులు కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి బండారి కృష్ణ, కోశాధికారి త్రిమూర్తి, రవికుమార్, పర్యంజ్యోతి, క్రియాశీలక సభ్యులు తల్వార్ నరేష్, ఉప్పర్‌పల్లి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు తిమ్మప్ప, మక్తల్ సభ్యులు శ్రీహరి, వీరేష్, చెన్నకేశవులు, గొల్లపల్లి నాగేష్, జుట్ల రామచందర్, విక్రమ్, అశోక్ టీచర్, గొల్లపల్లి ఈశ్వరయ్య, వెంకటపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపిన అక్కి శ్రీనివాస్ గౌడ్

పెబ్బేరు అక్టోబర్ 13 ప్రభాతవార్త : పెబ్బేరు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా అక్కి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యేకు విజయదశమి (దసరా)శుభాకాంక్షలు తెలియజేశారు.

మహబూబ్‌నగర్ జిల్లా సీనియర్ బాస్కెట్ బాల్ జట్టు

జిల్లా సీనియర్ బాస్కెట్ బాల్ జట్టు

మహబూబ్‌నగర్, అక్టోబరు 13 ప్రభాతవార్త : ఈనెల 14,15 తేదీల్లో సికింద్రాబాద్ వైఎంసిఏలో జరిగే 8వ తెలంగ

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 'అలయ్ బలయ్'

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

హైదరాబాద్, అక్టోబరు 13,ప్రభాతవార్త:
నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 'అలయ్ బలయ్' ఆకట్టుకుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించాయి. ఆదివారం హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ధంకా మోగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాకారుల సంప్రదాయ నృత్యాలు, కోలాటం, గిరిజన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

పోతరాజుల విన్యాసాలు, హైదరాబాదీ సంప్రదాయ మార్ఫా వాయిద్య సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మిత్‌సింగ్, ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి పాల్గొన్నారు. కాగా,ఏటా దసరా మరుసటి రోజు అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

శ్రీరాజరాజేశ్వరీదేవిగా అమ్మవారు

నాంపల్లి, అక్టోబరు 13 ప్రభాతవార్త :
రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ నిర్వహణ గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న అతి పురా తన మహాన్విత శ్రీసంగమేశ్వరస్వామి, శ్రీవేంకటే శ్వరస్వామి వార్ల దేవాలయంలో శ్రీదేవి శరన్నవ రాత్రోత్సవాల్లో చివరిరోజు అమ్మవారు శ్రీరాజ రాజేశ్వరీదేవి అలంకారంలో భక్తకోటికి దర్శనమిచ్చారు. అకిలాండకోటి బ్రహ్మాండ నాయకురాలైన పార్వతి దేవి అమ్మవారికి శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరిగిన శరన్నవరాత్రోత్సవాల పూజ ల్లో ఆలయ అర్చకస్వాములు ఎం.చంద్రశేఖరశర్మ- ప్రధాన అర్చకులు, కె.ప్రవీణ్‌కుమార్- పరిచారిక; అర్చకులు కె.మురళీకృష్ణమాచారి; టి.చంద్రశేఖర్ తదితరులు ప్రతీరోజూ ఉదయం 5గంటల నుండి అమ్మవారి అభిషేకం; ఉదయం 9లకు అమ్మవారి అలంకార దర్శనము; ఉదయం 10లకు హవనము, లఘు పూర్ణాహుతి, మహానివేదన; మధ్యాహ్నం 12 గంటలకు మంగళహారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వితరణ; రాత్రి 6.30 గంటల నుండి శ్రీ లలితా సహస్రనామార్చన, నివేదన, మంగళహారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణలు శాస్త్రోక్తంగా కావించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి.లక్ష్మా రెడ్డి వివరించారు. నవరాత్రోత్సవాలు ఆఖరిరోజు 12 శనివారం అమ్మవారు శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకారంతోపాటు విజయదశమిని పురస్కరించు కొని ఉదయం 9లకు మహాపూర్ణాహుతి, రాత్రి 6 గంటలకు శమీపూజ ఇత్యాధికార్యక్రమాల్లో వంద లాదిమంది భక్తజనులు పాల్గొని ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకొంటూ సంప్రదాయబద్ధంగా అలయ్‌బలయ్‌తో భిన్నత్వంలో ఏకత్వం నిరూపిం చారు. ఈ శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలను ఆలయ కార్యనిర్వహణాధికారి పి.లక్ష్మారెడ్డి దగ్గరుండి పర్యవేక్షించి దిగ్విజయం కావించారు.

పూజలోపాల్గొన్న హర్యానా గవర్నర్ దత్తన్న, పోలీసుకమిషనర్ సి.వి.ఆనంద్

ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో శ్రీరాముని పట్టాభిషేకం

పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, పోలీసు కమిషనర్ ఆనంద్

గన్‌ఫౌండ్రి, అక్టోబరు 13 ప్రభాతవార్త: రామాయాణ్ మేళా, ఎగ్జిబిషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో విజయ దశమిని పురస్కరించుకుని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించిన శ్రీరామున్ని పట్టాబిషేకం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హర్యానా గవర్నర్ దత్తన్న, నగర పోలీసు కమిషనర్ సి.వి.ఆనంద్ విచ్చేశారు. ముందుగా వారు సీతా, రామ లక్ష్మణ, హన్‌మంత్ వేషధారణ చిన్నారులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై విజయమే విజయదశమి అని అన్నారు. సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న రామాయణ్ మేళా, ఎగ్జిబిషన్ సొసైటీని అభినంధించారు. అనంతరం రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గోవిందర్‌రాఠి, గిరిధర్‌లాల్‌డాగా, సుమిత్‌రాఠి, నిరంజన్, సురేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

నగరంలో గుప్పుమంటున్న గంజాయి..

* గంజాయి మత్తులో రెచ్చిపోతున్న గ్యాంగ్‌లు * జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాలలో విచ్చలవిడి అమ్మకాలు..

పంజగుట్ట, అక్టోబరు 13 (ప్రభాతవార్త):
హైదరాబాద్ నగరం అంటే ఒకపుడు స్వచ్ఛమైన జీవన విధానానికి మారుపేరు..మిగతా మెట్రో పాలిటన్ నగరాలకంటే హైదరాబాద్ సేఫ్ అని..పక్క రాష్ట్రాల్లో అనుకునేవారు. కానీ ఇపుడు నగరం గంజాయికి హబ్ గా మారిపోయిందా? అనే అనుమానం కలగకమానదు. నగరంలో ఎక్కడ చూసినా గంజాయి అమ్మకాలు జోరందు కుంటున్నాయి. పాకెట్ వేయి రెండు వేలకు అమాయకు లైన కుర్రకారు చేత గంజాయి స్మగ్లర్స్ అమ్మకాలు సాగి స్తున్నారు. ఒకవేళ పట్టుబడితే అమాయకులైన యువత జైళ్ళ పాలవుతున్నారు తప్ప అసలు అమ్మకం దారుల ఆచూకీ కనిపెట్టడంలో అధికార యంత్రాంగం విఫల మవుతుందనే చర్చ నగరవ్యాప్తంగా సాగుతోంది. జూబ్లీ హిల్స్‌లాంటి ప్రాంతాలలోనే ఈ మధ్య కాలంలో కిలోల చొప్పున పెద్దఎత్తున గంజాయిని ఎక్సయిజ్ పోలీసులు పట్టుకున్నారు అంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఆంధ్రాలోని ఉత్తరాంధ్ర, ఒరిస్సా సరిహద్దుల నుండి నగరానికి గంజాయి సరఫరా అవుతున్న విషయం బహిరంగ రహస్యమే. అక్కడ నుండి అక్రమ మార్గాల ద్వారా, అక్రమార్కులకు డబ్బులు ముట్టచెప్పి గుట్టుచప్పుడు కాకుండా నగరానికి గంజాయిని తరలిస్తున్నారు.పోలీసు లకు ఎవరైనా విశ్వసనీయమైన సమాచారం ఇస్తే తప్ప పట్టుకోవడం కష్టంగా మారింది. ఆంధ్రాలో ముఖ్యంగా ఉత్తరాంధ్రలో అక్కడి ప్రభుత్వం గంజాయి అమ్మకాలపై ఉక్కుపాదం మోపడంతో పాటు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి గంజాయి అమ్మకాలపై తీవ్ర చర్యలు చేప ట్టింది.దీంతో అమ్మకందారుల కన్ను నగరంపై పడింది. దీనికితోడు నగర యువత దీనికి ఈజీగా బానిస అవు తుండడంతో అక్రమార్కుల అమ్మకాలు మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగిపోతున్నదని పలువురు పోలీసులే అంతర్గత సంభాషణలలో అంగీకరిస్తున్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్ లాంటి పోష్ ఏరియాల్లో కూడా తరచుగా గంజాయి అమ్మకందారులు పట్టుబడు తున్నారంటే వారికి అమ్మకాల విషయంలో ప్రాంతమేదీ అనేది అనవసరమని, ఎక్కడ ఎక్కువ కొనుగోళ్లు జరుగు తుంటే అక్కడ వాలిపోతుంటారని పోలీసులే వ్యక్తి గతంగా వ్యాఖ్యలు చేస్తున్నారు.

గంజాయి సేవించిన వారి చేష్టలకు అడ్డూ అదుపూ లేకుండా పోతుంది. వారేం చేస్తున్నారో వారికే తెలియని స్థితిలోకి గంజాయి మత్తు వారిని నెట్టడంతో మానవ మర్యాదలు మరచిపోయి ప్రవర్తిస్తున్నారు.ఉదాహరణకు రంగారెడ్డి జిల్లాలో గంజాయి గ్యాంగ్‌లు రెచ్చిపోతు న్నారు. రెండు రోజుల క్రితం రాజేంద్రనగర్ హైదర్ గూడలో వాకర్స్‌పై గంజాయి బ్యాచ్ దాడికి దిగింది. పార్కింగ్ ప్రదేశంలోఉన్న కార్ల అద్దాలను పగలకొడు తుండగా కొంతమంది అడ్డుకున్నారు. ఈ ప్రాంతంలో పోకిరీలు ఎక్కువగా గంజాయి, మాదక ద్రవ్యాలు సేవించి స్థానికులపై దాడులు చేస్తున్నారని ఇక్కడి వారు తరచుగా వాపోతూనే ఉన్నారు. ఈ ప్రాంతం నిర్మా నుష్యంగా ఉండడంతో తెల్లవారు జామున వాకింగ్‌కు వచ్చేవారిపై దాడులకు దిగుతున్నారు. రెండు రోజుల క్రితం ఐదుగురు యువకులు పూర్తిగా గంజాయి సేవించి వాకింగ్‌కు వచ్చేవారిపై అసభ్యంగా ప్రవర్తించారని వాకర్స్ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ జరి గిన సంఘటన ఒక ఉదాహరణ మాత్రమే. నగరం, చుట్టుపక్కల ప్రాంతాలలో నిత్యం ఏదో ఒకచోట గంజాయి సేవించి దాడులకు దిగుతున్న సంఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయి. కొంతమంది మాత్రమే పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నా ఎక్కువ మంది మాత్రం మనకెందుకులే గొడవలు అనుకుంటూ వారినుంచి తప్పించుకుని తిరుగుతున్నారని మాదాపూర్‌కు చెందిన ఓ కానిస్టేబుల్ తెలిపారు.

విశ్వసనీయ సమాచారం ప్రకారం..కిలో గంజాయి నగరానికి తరలిస్తే పదివేల రూపాయలు ముట్టచెబుతు న్నారు. కిలో గంజాయిని ఇక్కడి వారు గ్రాములలో పాకెట్‌లలో ప్యాక్‌చేసి మైనర్ బాలుర ద్వారా ఎక్కువగా అమ్మకాలు సాగిస్తున్నారు.వీరు 20 గ్రాముల గంజాయి పాకెట్‌ను రెండు వేల రూపాయలకు విక్రయిస్తున్నారని సమాచారం.అమ్మకాలు సాగించే మైనర్ బాలురకు వీరు పాకెట్‌కు ఐదు వందల దాకా ఇస్తుండడంతో అభం శుభం తెలియని చిన్నారులు వీటిని అమ్మకాలు సాగిస్తూ పోలీసులకు చిక్కితే ఊచలు లెక్క పెడుతున్నారు. ఇలా అరెస్ట్ అయి జైలు పాలైన వారికి బెయిల్ ఇచ్చే దిక్కు కూడా ఉండదని, ఒకవేళ న్యాయమూర్తి దయతలచి వీరికి బెయిల్ మంజూరు చేసినా ష్యూరిటీ పెట్టి బయ టకు తీసుకొచ్చే వారే ఉండరని ఓ పోలీసు అధికారి వ్యాఖ్యానించాడు. ఇలా నెలల తరబడి బెయిల్ వచ్చినా జైళ్లలో మగ్గిపోతున్నవారు ఇప్పటికీ వందల్లోనే ఉంటారని ఆయన వ్యాఖ్యానించారు.

నగరంలో గంజాయి అమ్మకాలు అంటే ఎక్కువగా అందరికీ గుర్తుకు వచ్చేది..ధూల్‌పేట్..అటు పోలీసులు కానీ ఇటు ఎక్సయిజ్ అధికారులు కానీ ధూల్‌పేట మీదే ఎక్కువగా దృష్టి పెడుతూ ఉంటారు. అయితే గంజాయి స్మగ్లర్లు పోలీసులకంటే ఆరు ఆకుల ఎక్కువే చదివి ఉంటారు. పోలీసుల దాడుల నుంచి ఎలా తప్పించు కోవాలి, రవాణా ఎలా చేయాలనే విషయంలో పలు రకాల పద్ధతులను అవలంభిస్తూ పోలీసులకే సవాల్ విసురుతున్నారు. ధూల్‌పేటను ఒక బూచిగా చూపించి మిగతా ప్రాంతాలలో సరుకును స్టాక్ పెట్టుకుంటూ అమాయకులు, పేదవారు, ముఖ్యంగా యువకులను ఈ ఊబిలోకి లాగుతున్నారని సమాచారం.

అంతెందుకు పోలీసులు, ఎక్సయిజ్ శాఖ వారు ఈ మధ్య కాలంలో తరచుగా గంజాయితో పట్టుబడ్డ వ్యక్తులు అరెస్ట్ అని ప్రకటనలు చేస్తున్నారే తప్ప ఒక్క గంజాయి డాన్‌ను అయినా పట్టుకున్నారా అని నగరానికి చెందిన ఓ రిటైర్డ్ ఎక్సయిజ్ ఇన్‌స్పెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఉన్న తాధికారుల నుండి వత్తిడి వచ్చినపుడు ఏదో తూతూ మంత్రంగా దాడులు చేయడం, అక్కడున్న సహాయకు లను అదుపులోకి తీసుకోవడం తప్పితే స్మగ్లింగ్ చేసే వారి మూలాల్లోకి వెళ్లి దీనిని సమూలంగా నిర్మూలిం చడానికి తగిన కార్యాచరణ ఏ అధికారి అయినా చిత్తశుద్ధి తో చేస్తున్నాడా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

నగర యువత పూర్తిగా గంజాయికి బానిసలుగా కాక ముందు ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించ వలసి ఉంది.లేకుంటే ప్రశాంత నగరానికి మారుపేరుగా ఉన్న హైదరాబాద్‌ను ఇతర ప్రాంతాల వారు చులకనగా చేసి మాట్లాడే ప్రమాదం ఉందని పలువురు నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బర్త్‌డే పార్టీలో గొడవ... స్నేహితుడి దారుణ హత్య..

జగద్గిరిగుట్ట, అక్టోబరు 13, ప్రభాతవార్త :
బర్తడే పార్టీలో అనుకోకుండా స్నేహితుల మధ్య జరిగిన గొడవ ఏకంగా హత్యకు దారి తీసింది. ఈ విషాద ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దీనబంధు నగర్‌లో నివాసముండే నదీమ్ (24) బ్యాండ్ వాయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఆర్ధరాత్రి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మద్యం సేవించిన స్నేహితుల మధ్య మాట పెరిగి ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో సమాచారం అందుకున్న జగద్గిరిగట్టు పోలీసులు వారిని వారించి అక్కడ నుంచి పంపేశారు. అనంతరం మద్యం మత్తులో ఇంటికి వెళ్లి గొడవపడ్డారు. ఈ క్రమంలో స్నేహితులు ఓ రాడ్‌తో తలపై కొట్టి నదీమ్‌ను హత్య చేసినట్లుగా సమాచారం. ఆదివారం తెల్లవారు జామున సుమారు 3 గంటల ప్రాంతంలో నదీమ్ హత్యకు గురైనట్లు పోలీసులు భావిస్తున్నారు. జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమారన్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఘనంగా విజయదశమి ఉత్సవాలు

ముఖ్య అతిథులుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ నేత వి.హెచ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:
అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యం లో విజయదశమి ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగం గా శనివారం విజయదశమి సందర్భంగా మహం కాళి అమ్మవారిని రాజరాజేశ్వరిగా అలంకరించి ప్రత్యేక పూజలు, జమ్మి పూజ నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా మున్సిపల్ గ్రౌండ్‌కు తీసుకువచ్చి, ధ్వజారోహణ నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతికశాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. రాజమండ్రి కళాకారులు తయారుచేసిన ఆకాశ దీపాలు, గన్‌రాకెట్స్, క్రాకరింగ్ ట్రీ, ఎస్,వీల్, స్టార్‌వీల్, రాకెట్ రింగ్స్ వంటి అనేక రకాల బాణా సంచాలను కన్నుల పండువగా కాల్చారు. అనం తరం 25 అడుగుల ఎత్తుతో పదితలల రావణా సురుడిని దహనం చేశారు. ఈ కార్యక్రమానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేత వీ. హనుమంతరావు, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, చీఫ్ అడ్వైజర్ కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, ఉపాధ్యక్షులు రంగంపిల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లిఖార్జున్‌గౌడ్, నాయ కులు చెంగల్ సుధాకర్, దోమికొండ కిషోర్, గడ్డం శ్రీధర్‌గౌడ్, పి.గిరిధర్‌గౌడ్, చింతల శ్రీనివాస్ ముదిరాజ్, ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ జోగుల నర్సయ్య, కాప్యకిషన్‌రెడ్డి, కార్పొరేటర్లు ఈ.విజయ్ కుమార్, బి.పద్మావెంకట్‌రెడ్డి, కన్నె ఉమా రమేష్ యాదవ్, వై.అమృత, మాజీ కార్పొరేటర్‌లు కే. పద్మావతి, డి.పి.రెడ్డి, పుల్లా నారాయణస్వామి, బి.వెంకటరెడ్డి, వనం రమేష్, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ రోహిణ్‌రెడ్డి పాల్గొనగా అంబర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ అశోక్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

దసరా ఉత్సవాలలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు తదితరులు

ఉప్పల్‌లో భారత్, బంగ్లాదేశ్ టి-20 మ్యాచ్ క్రికెట్ సందడి..!

తరలివచ్చిన ప్రేక్షకులు.. మ్యాచ్‌లో రికార్డుల మోత

ఉప్పల్, అక్టోబరు 13 ప్రభాతవార్త:
ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంత ర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన భారత్,బంగ్లాదేశ్ టి-20 క్రికెట్ మ్యాచ్‌తో ఉప్పల్‌లో సందడి నెలకొంది. మ్యాచ్ చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రేక్షకులు భారీగా తరలివచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచే స్టేడియంకు వెళ్లే రహదారులు కిటకిటలాడాయి. స్టేడియానికి వెళ్లే రహదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాచకొండ పోలీసుల ఆధ్వర్యంలో స్టేడియం వద్ద భారీ ఎత్తున భద్రతా ఏర్పాట్లు చేశారు. భారత జట్లు భారతీయ టి-20 మ్యాచ్ చరిత్రలోనే అత్యధిక స్కోర్ నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లల్లో ఆరు వికెట్లకు 297 పరుగులు భారీ స్కోర్ చేసింది. సంజూ శాంసన్ 47 బంతులలో 11 పోర్లు, 8 సిక్స్‌లతో 111 స్కోర్ చేశారు. సూర్యకుమార్ యాదవ్ 35 బంతులలో 11 ఫోర్లతో 8 సిక్స్‌లతో 75 స్కోర్‌తో సత్తా చాటారు. లక్షచేదనకు దిగిన బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 164 పరుగుల మాత్రమే చేయగలిగింది. మ్యాచ్ వీక్షించేందుకు 39 వేల మంది వస్తారని అంచనా వేయగా, దసరా పండుగ సందర్భంగా ప్రేక్షకుల నుంచి అంతగా స్పందన రాలేదు. స్టేడియం భద్రత కోసం సుమారు 2వేల మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. స్టేడియం వద్ద అన్ని గేట్ల వద్ద ఎసిపి స్థాయి అధికారిని పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. ప్రేక్షకులను టిక్కెట్లను పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి లోపలికి పంపించారు. మ్యాచ్ వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుంచి మెట్రో రైళ్లు, ఆర్టీసీ బస్సులలో అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్టేడియం పరిసరాల్లో సుమారు 340 కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. మ్యాచ్ చూసేందుకు వచ్చిన ప్రేక్షకులు తమ వాహనాలను హబ్సిగూడ, రామంతాపూర్ ప్రధాన రహదారిలో రోడ్లపైనే నిలిపివెళ్లారు. కిలోమీటర్ల దూరం నుంచి ప్రేక్షకులు తరలిరావడం కనిపించింది.

స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ రద్దీతో ఇక్కట్లు :

ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఐపిఎల్ టి-20మ్యాచ్‌లతో స్టేడియం బయట కోలాహలం నెలకొంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచే వివిధ ప్రాంతాల నుంచి ప్రేక్షకులు స్టేడియం లోపలికి రావడం ప్రారంభించారు. సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభ సమయానికి ముందే స్టేడియంకు భారీగా తరలివచ్చారు. స్టేడియం లోపల మూడంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయగా, స్టేడియంలోకి వచ్చే దారులను పోలీసులు మూసివేసి టిక్కెట్లు ఉన్న వారినే లోపలికి అనుమతించారు. క్రీడాకారులు పెవిలియన్‌కు వచ్చే సమయంలో ఫోటోలు తీసేందుకు ప్రేక్షకులు పోటీ పడ్డారు.

భారత్, బంగ్లాదేశ్ టి-20 క్రికెట్ మ్యాచ్ చూసేందుకు ప్రేక్షకులు అధికంగా తరలిరావడంతో గ్యాలరీలు నిండిపోయాయి. అధికశాతం మంది కాంప్లమెంటరీ పాసుల కోసమే తంటాలు పడ్డారు. కేవలం తక్కువ రేటు ఉన్న టిక్కెట్లకు మాత్రమే డిమాండ్ ఉండగా, అధిక రేట్లు ఉన్న టిక్కెట్లు కొనుగోలు చేసేందుకు ప్రేక్షకులు ఆసక్తి చూపలేదు. అదే విధంగా పలువురు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు కాంప్లమెంటరీ పాసులు పొంది తమ బందువులు, అనుయాయులకు ఇచ్చారు.

హైదరాబాద్ మేయర్‌పై కేసునమోదు

పంజగుట్ట, అక్టోబర్ 13 (ప్రభాతవార్త): బతుకమ్మ కార్యక్రమంలో శబ్దకాలుష్యం ఉల్లంఘించినందుకు హైదరాబాద్ మేయర్‌పై కేసు నమోదైంది. శబ్ద కాలుష్య నిబంధనలను ఉల్లంఘిస్తూ బతుకమ్మ వేడుకలకు అనుమతించిన సమయానికి మించి అధిక డెసిబుల్ సంగీతాన్ని అనుమతించారనే ఆరోపణలపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిపై బంజారాహిల్స్ పోలీసులు సుమోటోగా కేసునమోదు చేశారు.

చెడుపై విజయమే దసరా పండుగ : ఎమ్మెల్యే

సంజీవరెడ్డినగర్, అక్టోబరు 13, ప్రభాతవార్త : చెడుపై మంచి సాధించిన విజయమే దసరా పండుగ అని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం రాత్రి సనత్‌నగర్‌లోని హనుమాన్ దేవాల యం, దాసారం బస్తీలలో నిర్వహించిన దసరా వేడుకల్లో,రావణ దహనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాణసంచా కాల్చి రావణ దహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని, అందరిపై అమ్మ అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు. హిందువులు జరుపుకునే ప్రతి పండగకు ఒక చరిత్ర ఉందనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్‌రెడ్డి, నాయకులు సురేష్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, రాజేష్ కుమార్, వీరేష్ పాల్గొన్నారు.

అమీర్‌పేటలో..
అమీర్‌పేటలోని ధరంకరం రోడ్డులోని మున్సిపల్ గ్రౌండ్‌లో శనివారం రాత్రి శ్రీ బాలాజీ రాజస్థానీ మండల్ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా వేడుకలు, రావణ దహనం కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరిక దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, శ్రీబాలనీ, రాజస్థానీ మండల్ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రాజ్ పురోహిత్, శీతల్ లడ్డా, అశోక్ సింగ్ రాజ్ పురోహిత్, గులాబ్‌సింగ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, కూతురు నర్సింహ, ఆకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

సుక్క.. ముక్క జోరు..!

జాతరను తలపించిన మద్యం, మాంసం దుకాణాలు

ధరలు పెరిగినా వెనకాడని నగరవాసులు

గతంలోకంటే మెరుగ్గా సాగిన లిక్కర్ అమ్మకాలు

హైదరాబాద్, అక్టోబరు 13,ప్రభాతవార్త:
దసరా అంటే సరదాల పండుగ. భక్తి మాట పక్కన పెడితే, మందు ముక్క లేనిదే దసరా పండుగ జరగదు.విభిన్న కులమతాల కలయిక గల భాగ్యనగరంలో నగరవాసులు సరదాల దసరాను "ఫుల్"గా ఎంజాయ్‌చేశారు. ముఖ్యం గా మందుబాబులు ముక్క..చుక్కతో పసందు చేశారు. మహానగర పరిధిలో నాలుగు రోజుల్లో వందకోట్లకుపైగా అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు అంచనా వేస్తున్నారు. మందు బాబుల జోష్ "మూడు పుల్లులు ఆరు బీర్లు" అన్న చందంగా అదిరిపోవడంతో ఇటు మద్యం వ్యాపారులు, అటు ఆబ్కారీశాఖ పంట పండింది. ప్రధానంగా, బుధ, గురు, శుక్ర, శనివారాల్లో గ్రేటర్ పరిధిలోని 400 మద్యం దుకాణాలు, 500 బార్లలో సుమారు 110 కోట్ల విలువైన మద్యం అమ్ముడైనట్లు అంచనా వేస్తున్నారు. సాధారణ రోజుల్లో గ్రేటర్ పరిధిలో నిత్యం 10కోట్లమేర వివిధ బ్రాండ్లకు చెందిన మద్యం, బీర్ల అమ్మకాలు జరుగుతాయని గతేడాదితో పోలిస్తే ఈఏడాది 25శాతం మేర పెరుగుదల నమోదైనట్లు అంచనావేస్తున్నారు. ప్రధానం గా 16-35ఏళ్ల మధ్యనున్నవారు బీరును అధి కంగా సేవించగా..35-55 మధ్యవయస్కులు విస్కీకి ఓటేయడమ గమనార్హం. జీవనశైలి సమస్యతో బాధపడుతున్నారు బ్రాండీ,రెడ్‌వైన్ వంటి డ్రింక్‌ను కొనుగోలు చేసినట్లు తెలు స్తుంది. దసరాకుముందు రెండురోజుల నుంచే నగరంలోని వివిధ జిల్లా కేంద్రాలు,గ్రామీణ ప్రాంతాలకు తరలివెళ్లిన వారు సైతం నాణ్య మైన సరుకు దొరుకుతుందన్న నమ్మకంతో నగరం నుంచే కొనుగోలు చేసి పల్లెబాట పట్టి నట్లు వ్యాపారులు తెలుపుతున్నారు.

జోరుగా సాగిన మాంసం అమ్మకాలు..
దసరాకు మందుతోపాటు విందు కూడా ఉండాల్సిందే... శుక్రవారం పండుగ రోజున మటన్ చికెన్ దుకాణాలన్ని కొనుగోలుదారు లతో కిటకిటలాడాయి. మాంసాన్ని అధిక మొత్తం లో కొనుగోలు చేసేందుకు జనం దుకాణాల ముందు క్యూకట్టారు. వనస్థలిపురంలోని ఓ మటన్‌షాప్ వద్ద మాసంప్రియులు సుమారు 2 గంటలపాటు వేచి ఉన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.సాధారణ రోజుల్లో మటన్ ధరలు రూ.800 ఉండగా పండుగ సందర్భంగా రూ. 900-1000లకు అమ్మకాలు జరిపారు.దీంతో మధ్యతరగతి కుటుంబాలు చికెన్‌ను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించారు. మటన్‌ధరలు పెరగడంతో చికెన్ దుకాణాలకు గిరాఖీ ఎక్కు వనే ఉంది. పదిరోజుల క్రితం కిలోచికెన్ 220 ఉండగా,పండుగ పేరుతో 250-270వరకు

పెంచేశారు. గ్రేటర్ పరిధిలో సాధారణ రోజు ల్లో రోజుకు 15నుంచి 20లక్షల కిలోల చికెన్ వినియో